




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నిజాయితీ, నైతికతే ప్రభుత్వ సేవలకు పునాది

**ఉద్యోగాల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట వేయాలి: రాష్ట్రపతి ముర్ము**

**అవకాశాల్లోనే కాదు.. ఫలితాల్లోనూ సమానత్వం అవసరం**

**పబ్లిక్ సర్వీస్ కమిషన్లు మార్పులకు దారితీయాలి**

హైదరాబాద్, డిసెంబరు 19 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ), రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే నియామక పరీక్షల్లో సంపూర్ణ పారదర్శకత పాటించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నిజాయితీ, నైతిక విలువలున్నవారే ప్రభుత్వ సేవలకు ఎంపికయ్యేలా కమిషన్లు కట్టుదిట్టంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సమానత్వం అవకాశాలకే పరిమితం కాకుండా ఫలితాల్లోనూ ప్రతిబింబించాలని ఆమె స్పష్టం చేశారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శుక్రవారం ప్రారంభమైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్ల రెండు రోజుల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రం, రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు రాజ్యాంగ నిర్మాతలు విశేష ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతో పాటు హోదా, అవకాశాల్లో


(మిగతా 2వ పేజీలో)


## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# కీలక మలుపు

**ప్రభాకర్‌రావును 26న విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు**

**జైలుకు పంపాల్సిన అవసరం లేదన్న ధర్మాసనం**

**తదుపరి విచారణ వరకు అరెస్టు చేయవద్దని స్పష్టీకరణ**

**డిసెంబర్ 25 వరకు పోలీసు కస్టడీకి అనుమతి**

**ఇంటి భోజనం, మందులకు వెసులుబాటు**

**జనవరి 16న తదుపరి విచారణ**



న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఆయన పోలీసు కస్టడీని మరో వారం పొడిగిస్తూ, డిసెంబర్ 25 వరకు విచారణకు అనుమతి ఇచ్చిన కోర్టుడ డిసెంబర్ 26న ఆయనను విడుదల చేసి ఇంటికి పంపాలని ఆదేశించింది. ప్రభాకర్‌రావును జైలుకు పంపాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, తదుపరి విచారణ జరిగే 2026 జనవరి 16 వరకు ఆయనను అరెస్టు చేయవద్దని తేల్చి చెప్పింది. "మా ఉత్తర్వుల మేరకే ఆయన సరెండర్ అయ్యారు. విచారణ పూర్తయ్యాక మళ్లీ రిమాండ్‌కు పంపాల్సిన అవసరం ఏముంది?" అని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది. కస్టడీలో ఉన్న సమయంలో ఇంటి భోజనం, మందులు అనుమతించాలని ఆదేశించింది. అలాగే ప్రభాకర్‌రావు దర్యాప్తుకు పూర్తి సహకారం అందించాలని, విచారణకు పిలిచినప్పుడు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కస్టడీ విచారణకు సంబంధించిన నివేదికను కోర్టుకు సమర్పించింది. అనంతరం ఇరుపక్షాల వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూడ ప్రభాకర్‌రావు విచారణకు పూర్తిగా సహకరించడం లేదని తెలిపారు. డివైస్‌లలో ఎలాంటి సమాచారం లేదని, ముందుగానే ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలు చేశారు. దర్యాప్తు కీలక దశలో ఉందని, నిందితుడి నుంచి ఇంకా సమాచారం రాబట్టాల్సి ఉందని పేర్కొంటూ మరో వారం కస్టడీ అవసరమని కోర్టును కోరారు. కస్టడీ అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాలని కూడా అభ్యర్థించారు. నక్సలైట్ల పేరుతో అనేక మంది ప్రముఖులు, న్యాయమూర్తులు, డ్రైవర్ల ఫోన్లను సైతం ట్యాప్ చేశారని, ఇది రాజకీయ అంశం కాదనిడ వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన తీవ్రమైన విషయం అని


(మిగతా 2వ పేజీలో)




## అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు కసరత్తు

**27 లేదా 28 నుంచి 3 రోజులపాటు సభలు జరిగే సూచనలు**

**ఆర్డినెన్స్‌లకు బిల్లుల రూపం**

**బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలతో చర్చ**

**జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల దిశానిర్దేశం కీలకం**

హైదరాబాద్: ఈనెల 27 లేదా 28వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభించే అవకాశముందని సమాచారం. సమావేశాలను మూడు రోజులపాటు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు తెలిసింది. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈనెల 22న సీఎం అధ్యక్షతన సచివాలయంలో అనధికార మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలు, వ్యవధిపై స్పష్టత ఇవ్వనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలన్న అంశం, బీసీ రిజర్వేషన్ల అమలుపై మరోసారి సమగ్ర చర్చ జరగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్నదానిపై అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వం


(మిగతా 2వ పేజీలో)




## అంతర్జాతీయ చిత్రాల కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఘన ఆరంభం**





## 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'..

**బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని**



## ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలి

**పుస్తక పఠనంతోనే సమాజంలో మార్పు సాధ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు**



## మార్చి తర్వాత కూడా
# 'ఆపరేషన్స్' ఆగవు

**డెడ్‌లైన్ తర్వాత పుంజుకోవచ్చనుకుంటే పొరపాటే..**

**మావోయిస్టులపై దాడుల విషయంలో స్పష్టతనిచ్చిన డీజీపీ శివధర్‌రెడ్డి**

**డీజీపీ ఎదుట లొంగిపోయిన 41 మంది మావోయిస్టులు**

**తెలంగాణకు చెందిన 54 మంది మావోయిస్టుల్లో పనిచేస్తున్నట్టు వెల్లడి**

హైదరాబాద్: వచ్చే ఏడాది మార్చి 31 తర్వాత భద్రతా బలగాల ఆపరేషన్లు తగ్గుముఖం పడతాయని మావోయిస్టు పార్టీ నాయకత్వం కేడర్‌ను తప్పుదారి పట్టిస్తోందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి చెప్పారు. అయితే మార్చి తర్వాత కూడా మావోయిస్టులపై భద్రత బలగాల ఆపరేషన్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో అజ్ఞాతంగా పనిచేస్తున్న మిగిలిన వారు సైతం ఎదుట లొంగిపోవాలని ప్రభుత్వం, పోలీసుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. మావోయిస్టు పార్టీ కొమురంభీం ఆసిఫాబాద్‌మంచిర్యాల డివిజనల్ కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్, పార్టీ సభ్యుడు చెందిన కనికారపు ప్రభంజన్ (మంచిర్యాల జిల్లా) సహా


(మిగతా 2వ పేజీలో)

# మార్చి తర్వాత కూడా 'ఆపరేషన్స్' ఆగవు



మొత్తం 41 మంది మావోయిస్టులు శుక్రవారం డీజీపీ ఎదుట ఆయుధాలతో లొంగిపోయారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... లొంగిపోయిన మావోయిస్టులపై ఉన్న రివార్డు మొత్తం రూ.1,46,30,000 వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచిన తర్వాత డీడీ రూపంలో అందిస్తామన్నారు. ప్రస్తుతం తక్షణ సాయం కింద రూ.25వేలు ఇస్తామని, పునరావాసం కింద ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని వెల్లడించారు. మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, శాంతిభద్రతల అడిషనల్ డీజీ మహేశ్‌భగవత్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతి, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పాల్గొన్నారు.నాయకత్వంపై నమ్మకం లేకనే..భద్రతా బలగాల నుంచి రక్షణ పొందేందుకు మావోయిస్టు నాయకత్వం కేడర్‌ను వారి ఇష్టాలతో సంబంధం లేకుండా కొత్త ప్రాంతాలకు పంపడంతో వారు నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో లేక ఇబ్బందిపడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆచరించే విధానాలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య పెరుగుతున్న అంతరం కారణంగా నాయకత్వంపై నమ్మకం పోతోందని, సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు కూడా లొంగుబాట్లకు కారణమని చెప్పారు. భద్రత బలగాల నుంచి నిరంతర ఒత్తిడి, క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితి కూడా కారణాలుగా చెప్పారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన 54 మంది ఇంకా వివిధ రాష్ట్రాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నట్టు తెలిపారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో ప్రస్తుతం ఏడుగురు సభ్యులు ఉండగా వీరిలో ఐదుగురు తెలంగాణ ప్రాంతానికి చెందినవారన్నారు. స్టేట్ కమిటీలో 8 మంది, డివిజనల్ కమిటీ సభ్యులు 13 మంది, ఏరియా కమిటీ సభ్యులు 16 మంది, 12 మంది సభ్యులు ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కమిటీలో మొత్తం 36 మందిలో ఆరుగురు తెలంగాణ వారుండగా, 30 మంది ఇతర రాష్ట్రాల సభ్యులు ఉన్నట్టు తెలిపారు. వారంతా చిన్నచిన్న గ్రూపులుగా విడిపోయి తిరుగుతున్నట్టు తెలిపారు. అప్పగించిన ఆయుధాలివీ..ఒక ఇన్‌సాస్ ఎల్ఎంజీ, మూడు ఏకే47 రైఫిళ్లు, 5 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 7 ఇన్సాస్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ గన్, నాలుగు 303 రైఫిళ్లు, ఒక సింగిల్‌షాట్ రైఫిల్, రెండు ఎయిర్ గన్స్‌తోపాటు 42 మ్యాగజైన్లు, 733 బుల్లెట్లు, 8 షెల్స్ పోలీసులకు అప్పగించారు. సాజిద్ ఆరుసార్లు హైదరాబాద్‌కు..ఇటీవల ఆస్ట్రేలియాలోని సిడ్నీలో కాల్పులు జరిపిన ఉగ్రవాది సాజిద్ అక్రమ్ 1998లో ఉద్యోగం కోసం హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్లాడని, అక్కడే యూరోపియన్ యువతిని వివాహం చేసుకున్నట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. దేశాన్ని విడిచి వెళ్లిన 27 ఏళ్లలో అతడు ఆరుసార్లు భారత్‌కు వచ్చి వెళ్లినట్టు ఆధారాలున్నాయని తెలిపారు. 2000 అక్టోబర్‌లో భార్యతో కలిసి తొలిసారి వచ్చాడని, రెండోసారి 2004లో, మూడోసారి ఫిబ్రవరి 2009లో అతడి తండ్రి మృతిచెందిన నెల రోజులకు, నాల్గోసారి జూలై 2012లో ఆస్తుల తగాదాల పరిష్కారం కోసం, ఐదోసారి మార్చి 2016లో కుటుంబ సభ్యులతో ఆస్తుల సెటిల్‌మెంట్ కోసం, చివరగా 2022 జూలైలో తన తల్లిని, సోదరిని చూసేందుకు హైదరాబాద్‌కు వచ్చినట్టు తెలిపారు. అతడు హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ఉగ్రచర్యలకు పాల్పడలేదని చెప్పారు.

# నిజాంపేటలో హైడ్రా ఆపరేషన్

**రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ**

**రూ. 1,300 కోట్ల విలువైన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు**

**తాత్కాలిక కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు**

**రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు కబ్జాలకు అడ్డుకట్ట**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం పరిధిలోని నిజాంపేటలో సుమారు రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా (న్ణ=ూూ) అధికారులు శుక్రవారం కాపాడారు. కబ్జాదారుల బారి నుంచి భూమిని రక్షించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.వివరాల్లోకి వెళితే... నిజాంపేట గ్రామంలోని సర్వే నంబర్లు 186, 191, 334లలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని బాచుపల్లి రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కొంత భూమి అన్యాక్రాంతమైందని, మిగిలిన స్థలానికైనా వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బందితో కలిసి హైడ్రా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాయి.సర్వే నంబర్ 334లో ఇప్పటికే 4 ఎకరాల భూమిలో శాశ్వత నివాసాలు వెలిసినట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాల జోలికి వెళ్లకుండా, మిగిలిన 13 ఎకరాల స్థలంలో ఉన్న తాత్కాలిక షెడ్లను తొలగించారు. అనంతరం ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ స్థలమంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.



# తెలంగాణలో సహకార సంఘాల పాలకవర్గాలు రద్దు..

**టెస్కాబ్, డీసీసీబీలకు ఇన్‌చార్జిలుగా ప్రభుత్వ అధికారులు**

**పాత కమిటీల కొనసాగింపు ఉత్తర్వులను రద్దు చేసిన సర్కార్**

**కొత్త జిల్లాలు, మండలాల వారీగా పునర్వ్యవస్థీకరణకు కసరత్తు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు (టెస్కాబ్), జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గాలను తక్షణమే రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రద్దయిన పాలకవర్గాల స్థానంలో ప్రభుత్వ అధికారులను ఇన్ఛార్జిలుగా నియమిస్తూ సహకార శాఖ ఆదేశాలు వెలువరించింది.వివరాల్లోకి వెళితే, రాష్ట్రంలోని 9 డీసీసీబీలు, 904 పీఏసీఎస్‌లు, టెస్కాబ్ పాలక మండళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. దీంతో అప్పటి పాలకవర్గాలనే 'పర్సన్ ఇన్ఛార్జి మేనేజింగ్ కమిటీలు'గా కొనసాగిస్తూ ఫిబ్రవరి 14న ప్రభుత్వం ఆరు నెలల పాటు గడువు పొడిగించింది. ఆ తర్వాత ఆగస్టు 14న ఆ గడువును నిరవధికంగా పొడిగిస్తూ మరో జీవో జారీ చేసింది.తాజాగా, ఆ జీవోను రద్దు చేస్తూ ఈ సంస్థలన్నింటికీ అధికారులను ఇన్ఛార్జిలుగా నియమించారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా డీసీసీబీలను, కొత్త మండలాల ప్రకారం పీఏసీఎస్‌లను పునర్వ్యవస్థీకరించేందుకు ప్రభుత్వం కొంత కాలంగా కసరత్తు చేస్తోంది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పునర్వ్యవస్థీకరణ పూర్తయ్యాకే కొత్త పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

# ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలి

## పుస్తక పఠనంతోనే సమాజంలో మార్పు సాధ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు



కవాడిగూడ, డిసెంబరు 20: సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి పుస్తక పఠనానికే ఉందని, ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌ను మంత్రి జూపల్లి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'పునాస' మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు.ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలోనూ సుమారు 15 లక్షల మంది బుక్‌ఫెయిర్‌ను సందర్శించడం శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యావ్యవస్థ మార్కులు, ర్యాంకులకే పరిమితమై వ్యక్తిత్వ నిర్మాణాన్ని విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తరాల ఆలోచనా విధానం, విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయని, కేవలం ఉద్యోగం, సంపాదనకే ప్రాధాన్యం ఇస్తూ మనిషి తన జీవిత లక్ష్యాన్ని మర్చిపోతున్నాడని అన్నారు. ఈ పరిస్థితి మారాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, విలువలతో కూడిన పుస్తకాలను చదవాల్సిన అవసరం ఉందని జూపల్లి స్పష్టం చేశారు.పుస్తక ప్రదర్శనలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. ఇందుకోసం సాంస్కృతిక శాఖ ద్వారా రూ.3 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. గ్రామీణ, మండల స్థాయి గ్రంథాలయాలకు మంచి పుస్తకాలు అందించేందుకు తక్షణమే రూ.కోటి మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు త్వరలో 'ప్రభాతభేరి' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు శాశ్వత స్థలం కేటాయించే అంశంపై ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సోషల్ మీడియా ఇచ్చే సంతృప్తి తాత్కలికమని, పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతమని అన్నారు. ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చినా పుస్తకానికి ఉన్న ప్రాధాన్యం తగ్గదని చెప్పారు. ఆధ్యాత్మికత, చరిత్ర, సాహిత్యం, సాంకేతికత వంటి అన్ని అంశాలకు సంబంధించిన పుస్తకాలు ఒకేచోట లభించే ఈ బుక్‌ఫెయిర్‌ను నగరవాసులు కుటుంబ సమేతంగా సందర్శించాలని సూచించారు.హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, సీనియర్ పాత్రికేయుడు కె.రామచంద్రమూర్తి, బుక్‌ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చిత్రాల కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఘన ఆరంభం**

హైదరాబాద్: సినిమా రంగంలో హైదరాబాద్ దేశంలోనే కీలకమైన ఫిల్మ్ ప్రొడక్షన్ హబ్‌గా వేగంగా ఎదుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రులు చిత్ర పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ భవిష్యత్తులో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ నిర్వహించే సాంస్కృతిక, సినీ ఉత్సవాలకు అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభిస్తోందని చెప్పారు.ఈ ఫెస్టివల్‌కు భారత్‌తో పాటు స్పెయిన్, ఈజిప్ట్, యూకే, యూఎస్ఏ, దక్షిణ కొరియా వంటి పలు దేశాల నుంచి మొత్తం 704 షార్ట్‌ఫిల్మ్ ఎంట్రీలు రావడం విశేషమని మంత్రి పేర్కొన్నారు. ఇది హైదరాబాద్‌కు అంతర్జాతీయ సినీ వేదికగా ఉన్న ఆదరణకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వేదికలు యువ దర్శకులు, కొత్త ప్రతిభకు అవకాశాలు కల్పిస్తాయని, తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు స్వతంత్ర సినిమా ఉద్యమానికి బలాన్ని చేకూరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక, దర్శకులు ఉమామహేశ్వరరావు, నర్సింగరావు, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

వాదించారు.అయితే ఈ అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. "పోలీసు విచారణ కోసమే ప్రభాకర్‌రావు వచ్చారు. విచారణ పూర్తయ్యాక రిమాండ్‌కు పంపాల్సిన అవసరం ఏముంది?" అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. రిమాండ్ ప్రతిపాదనను తిరస్కరిస్తూ, "ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విషయంలో ప్రభుత్వం ఎందుకు అంతగా భయపడుతోంది? ఎలాంటి తప్పు చేయనప్పుడు ఎవరో ఫోన్ వింటే ఏమవుతుంది?" అని వ్యాఖ్యానించారు.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాదులు రంజిత్‌కుమార్, దామా శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు వయసు 69 ఏళ్లు, కేన్సర్ నుంచి కోలుకున్న వ్యక్తి అని గుర్తుచేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోజుకు 12 గంటల పాటు విచారణ పేరుతో కూర్చోబెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. అదే ప్రశ్నలను పదేపదే అడుగుతూ మానసికంగా కుంగదీసే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇది దర్యాప్తు కాదని, 'చైనీస్ టార్చర్' తరహా వేధింపులని వాదించారు. 30 ఏళ్లుగా ప్రజాసేవ చేసిన సీనియర్ అధికారిని ఇలా వేధించడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు.ం

# 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'..

**బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని**

పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలుసిరిసిల్ల-కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రంప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చబీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తనను కలిసిన బీఆర్ఎస్ ఎంపీలతో "కేసీఆర్ ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది? జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. ఈ మాట నేను ప్రత్యేకంగా చెప్పానని ఆయనకు తెలియజేయండి" అని మోదీ సూచించారు.శుక్రవారం పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి-365బిని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తెచ్చారని, గతంలో కేంద్ర మంత్రి ఒకరు హామీ ఇచ్చారని వారు ప్రధానికి గుర్తుచేశారు. ఈ రహదారి విస్తరణతో వేములవాడ క్షేత్రానికి ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుందని వివరించారు.ఈ క్రమంలో మిడ్ మానేరుపై ధవళేశ్వరం తరహాలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మించాలని, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు పనుల్లో సహకరించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నీ విన్న తర్వాత ప్రధాని మోదీ.. కేసీఆర్ బాగోగుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

# అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు కసరత్తు

భావిస్తున్నట్లు సమాచారం. ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున తీర్పు వచ్చే వరకు వేచిచూడాలా? లేక రాజకీయ ఏకాభిప్రాయంతో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలా? అనే అంశాలపై చర్చించనున్నారు.ఇక గత అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం జారీ చేసిన ఏడు ఆర్డినెన్స్‌ల స్థానంలో ఆయా బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో జీహెచ్ఎంసీ చట్ట సవరణలకు సంబంధించిన రెండు బిల్లులు, మున్సిపాలిటీల చట్ట సవరణ, ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలువేతనాలకు సంబంధించిన చట్ట సవరణ, కాంట్రాక్ట్ మరియు పార్ట్‌టైమ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లు, ప్రైవేట్ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. ఈ బిల్లులపై చర్చించి ఆమోదం పొందే అవకాశం ఉంది.ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పాలక మండళ్లను ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో, వాటికి ఎన్నికలు నిర్వహించాలన్న అంశంపై కూడా అనధికార మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల అజెండా, కీలక బిల్లులు, ఎన్నికల నిర్ణయాలతో ఈ శీతాకాల సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి.

# నిజాయితీ, నైతికతే ప్రభుత్వ సేవలకు పునాది

సమానత్వం అనే రాజ్యాంగ ఆదర్శాలు కమిషన్ల విధి నిర్వహణలో అత్యంత కీలకమని చెప్పారు.కమిషన్లు సమానత్వం, న్యాయాన్ని ప్రోత్సహిస్తూ మార్పులకు ప్రతినిధులుగా నిలవాలని సూచించారు. నిజాయితీ, చిత్తశుద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. నైపుణ్యాలు, సామర్థ్యాల్లో లోటును శిక్షణ ద్వారా సరిదిద్దుకోవచ్చని, కానీ సమగ్రత లోపం వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం కష్టమని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతలో అణగారిన, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయాలన్న తపన ఉండాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న నేపథ్యంలో అన్ని స్థాయిల్లో సమర్థమైన పాలనా వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యూపీఎస్సీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్‌రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్ రెండో ఎడిషన్‌ను ప్రారంభించారు. భారతదేశ హరిత సంప్రదాయాలు, సుస్థిర వ్యవసాయ విధానాలు, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ ఉత్సవం 2026 జనవరి 3 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు ఉచిత ప్రవేశం ఉంటుంది.వ్యవసాయ శాఖతో కలిసి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నారు.

# ఇంటి భోజనాన్ని తలపించేలా స్ట్రీట్ ఫుడ్

**- నో కల్తీ నాణ్యమైన రుచికరమైన ఆహారం**

**- 26 సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని కొత్త రాములు**

**- రోడ్డు పై దొరికే అమ్మ వంట**



కల్వకుర్తి డిసెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఇంటి భోజనం మనేది మన భారతీయ సమాజంలో ఆహారం కేవలం ఆకలి తీర్చే సాధనం మాత్రమే కాదు. అది సంస్కృతి,అనుబంధం, భావోద్వేగాల ప్రతిబింబం. మారుతున్న జీవనశైలి వేగవంతమైన నాగరికత మధ్యలో కూడా ఇంటి భోజనం పట్ల ఉన్న ప్రేమ ఇప్పటికీ తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే నేటి కాలంలో ఇంటి భోజనాన్ని తలపించే స్ట్రీట్ ఫుడ్ (భోజనశాలలు) ప్రజల మనసులను గెలుచుకుంటోంది.రోడ్డుకు ఇరువైపుల భోజన వసతులతో హోటళ్లు నగరాల్లో అడుగుపెడితే చాలు, జాతీయ రహదారుల కు ఇరువైపుల చిన్న చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, భోజనశాలలు దర్శనమిస్తాయి. ఇవి పెద్ద బోర్డులు, ఖరీదైన అలంకరణలతో కాకుండా, సాధారణమైన వాతావరణంతో ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఉదయం టిఫిన్ నుండి మధ్యాహ్నం, రాత్రి భోజనం వరకు ఈ హోటళ్లే అనేక మందికి ఆశ్రయట.నాణ్యమైన ఇంటి భోజనం తక్కువ ధరకేఇందుకు ఉదాహరణ తుమ్మలూరు ప్రాంతానికి చెందిన కొత్త రాములు జయమ్మ దంపతులు 26 సంవత్సరాలుగా రోడ్డు పక్కన మినీ భోజనాశాలను ఏర్పాటు చేసి, సరసమైన ధరలకు నాణ్యమైన భోజనాన్ని అందజేసి, భోజన ప్రియుల ఆకలి దప్పికలను తీర్చుతున్నారు. ఈ వృత్తిని 26 సంవత్సరాలుగా కొనసాగిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఆహారం రుచి, నాణ్యత ఫైవ్ స్టార్ హోటలు కు ఏమాత్రం తీసుపోనీ విధంగా ఆహారాన్ని అందించడం ఈ హోటల్ ల ప్రత్యేకత. ఈ స్ట్రీట్ ఫుడ్ హోటళ్ల ప్రత్యేకత ఏమిటంటే ఐదు రకాల పప్పు ,సాంబార్, కర్రీ, చట్నీ, పెరుగు లతోపాటు చికెన్, బ్యూటీ రుచికరంగా అందించడం వీటి ప్రత్యేకత. ఈ వంటలు ఇంట్లో అమ్మ చేతి వంటను గుర్తుకు తెస్తాయి. అధిక మసాలాలు, కృత్రిమ రుచులకంటే ఆరోగ్యకరమైన పదార్థాలతో తయారవడం వల్ల ప్రజలు వీటిని నమ్మకంగా తింటున్నారు.అన్ని వర్గాల ప్రజలు ఒకే చోటఇది నిజంగా గమనించాల్సిన విషయట ఈ స్ట్రీట్ ఫుడ్ సెంటర్లలో పేద, మధ్యతరగతి,ఉన్నత వర్గాల వారుఅందరూ ఒకే టేబుల్ దగ్గర కూర్చుని భోజనం చేస్తారు. ఇది సామాజిక సమానత్వానికి అద్దం పడుతుంది. ఆహారం ముందు ధనం, హోదా, హైఫై అన్నీ అప్రాసంగికమవుతాయి.పేరుకు మాత్రమే పెద్ద రెస్టారెంట్లుఇదే సమయంలో, పెద్ద పెద్ద రెస్టారెంట్ల పరిస్థితి భిన్నంగా ఉంది. పేరుకు మాత్రమే ఫైవ్ స్టార్ , మల్టీ కుయిజిన్,అనే ట్యాగ్‌లు కానీ నాణ్యత తగ్గిపోవడం,రుచి లోపించడంధరలు ఆకాశాన్ని తాకడంవంటివి సాధారణమైపోయాయి. రెస్టారెంట్ లు ఎక్కువ సందర్భాల్లో ఆహారం కంటే అలంకరణకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు.మెరిసే కుర్చీలు, భారీ ఏసీలు, ఆకర్షణీయమైన లైట్లు ఇవన్నీ ఉంటాయి.గానీ భోజనంలో మాత్రం ఇంటి స్పర్శ కనిపించదు. అంత కల్తీమయం ఆహారం ఒక ఉత్పత్తిగా మారిపోయింది. కస్టమర్ సంతృప్తికన్నా లాభార్జనే ధ్యేయంగా సాగుతున్నారు.స్ట్రీట్ ఫుడ్‌కు పెరుగుతున్న ఆదరణఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు మళ్లీ స్ట్రీట్ ఫుడ్ వైపు మొగ్గు చూపుతున్నారు. కారణంరుచి,నాణ్యత,ధర,సంతృప్తి తో పాటు కస్టమర్ కి ఇచ్చే గౌరవం ఇవన్నీ ఒకేచోట లభించడం.ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులకు ఇవి వరంగా మారాయి.మొత్తానికి ఇంటి భోజనాన్ని తలపించే స్ట్రీట్ ఫుడ్ (భోజనం)నేటి సమాజంలో ఒక అవసరంగా మారింది. ఆడంబరాల కంటే ఆత్మీయతకు, ఖరీదుల కంటే నాణ్యతకు ప్రజలు విలువ ఇస్తున్నారనడానికి ఇవే సాక్ష్యం. భవిష్యత్తులోనూ ఈ సరళమైన, ఆరోగ్యకరమైన భోజన సంస్కృతి కొనసాగాలని ఆశిద్దాం.

## మాతృమూర్తికి నివాళులర్పించిన టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మల్లారెడ్డిగూడెం గ్రామంలో సొంత ఖర్చులతోనే మాతృమూర్తికి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన హైకోర్టు న్యాయవాది నర్రా స్వామి 2.వ వర్ధంతి సందర్భంగా శబరిమల యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన వెంటనే తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది నరి స్వామి మాట్లాడుతూ దైవనుగ్రహంతో తల్లిదండ్రుల అనుగ్రహ పొలంతో శబరిమలైలోని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషకరం అదేవిధంగా తల్లిదండ్రులు ఏ లోకంలో ఉన్నప్పటికీ వారి ఆశీస్సులు ఎప్పుడూ పిల్లలపై ఉంటాయి కాబట్టి 2.వ వర్ధంతి సందర్భంగా అమ్మవారి పాదాల వద్ద పూలమాలలు సమర్పించడం ఈ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు ఈ తరం యువత తల్లిదండ్రులను ంగౌరవించడం ప్రధమ కర్తవ్యం గా ఉండాలని తెలియజేశారు/ నర్రి పున్నమ్మ నారాయణపురం మండలం ఎంపీటీసీగా, సేవలందించారు మల్లారెడ్డి గూడెంలో లేబర్ సంఘాలకు అనేక మహిళా సంఘాలకు నాయకత్వం వహించారు ఈ సందర్భంగా వారు ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్వేల్ ఎంపీటీసీ 2 సభ్యులునరి భగవంతుయ్య, నర్రి నరసింహ,ఇసుక వ్యాపారం వేత్త నర్రి స్వామి, వెంకటేష్ బిందు మాధవ్, మర్రి ఋగ్వేద్ అనేకమంది సామాజిక సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 19జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 19.12.2025, మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం బహుళ సర్వ అమావాస్య పద్మక యోగం లక్ష్మీదేవి జయంతి(లలితాత్మిక దేవి) పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, స్రవంతి, ఉషారాణి, వాణి, త్రివేణి, సునీత, హర్షిణి, స్వాతి, నీరజ, రుచిత, సన్నిహిత, సుజాత, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



## భక్తి సేవ, సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ ఘన విజయం.





కోరుట్ల, వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 19.సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ వద్ద గల హనుమాన్ దేవాలయం ముందర నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం ఈ రోజు భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు శ్రీ కృష్ణ పంతులు గారి వైదిక నిర్వహణలో రుద్రాభిషేకం, అన్నపూజ, గోపూజ మరియు అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది. “ఎవరూ ఆకలితో ఉండకూడదు” అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజు న పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం, సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తి ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానమని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు మరియు నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంఠం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కేజీ కృష్ణ, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం స్వామి,స్వచ్ఛంద సేవకులు ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, చౌదరి పూర్ణిమ, పద్మ, అడ్డాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి లింగయ్య, కొత్త గణేష్, పిడుగు గుణకర్ రెడ్డి, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , ఎలిమి బుచ్చన్నా, చెన్న నరహరి, తడక రాజు, వేముల సుజీత్, మిట్టపల్లి బుచ్చి రెడ్డి, చాడ శ్రీనివాస్, కూర గాయాల శేఖర్, పిన్నం శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణ, గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ డిసెంబర్ 19:-( వార్త మిర్రర్) త్వరలో మిర్యాలగూడ చెత్తా డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కరిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శు క్రవారం మిర్యాలగూడ పట్టణం మండలం గూడూరు గ్రామ శివారులోనీ ఈదులగూడ శివారులో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా చెత్త పేరుకొని పోయి, దాని ద్వారా చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతోఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు, డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి చెత్తను అక్కడి నుంచి తొలగించేందుకుప్రైవేట్ కంపెనీ వారితో చర్చించి వారితో కలసి డంపింగ్ యార్డు సందర్శించారు. అతిత్వరలో ఇక్కడ నుంచి చెత్తను తొలగించి పట్టణ ప్రజలకు, చుట్టూ పక్కన గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి



## రాష్ట్రం గుర్తించేలా మెజార్టీ అందించిన సంస్థాన్ గ్రామ ప్రజలకు ధన్యవాదము

**సిపిఐ, కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం- మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు తెచ్చేలా ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామిని గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు, ఎమ్మెల్సీ నిధులతో కూడా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ ప్రజలకు తెలిపారు, సిపిఐ, కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు



## అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న - సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

**శ్రీశ్రీ శంకరానంద స్వామి ఆశీస్సులు తీసుకొని స్వామికి చిరు సత్కారం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి నిత్య అన్నదాన సేవా ట్రస్ట్ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకొని అనంతరం శంకరానంద స్వామి వారి ఆశీస్సులు తీసుకొని, శాలువాతో సత్కరించిన నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మీ ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు 13వ వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- ఉప్పల వెంకటేష్ -**

కల్వకుర్తి డిసెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-తలకొండపల్లి మండలంలోని వీరన్న పల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి శంకరయ్య మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణ ఆర్థిక సహాయం రూ“3000 అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నూనె ఆనంద్ కృష్ణారెడ్డి, రాఘవేందర్, దేవేందర్, మిన్నల మధు, పెరుమల యాదయ్య, మిన్నాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ సర్పంచ్ ని సన్మానించిన హరికృష్ణ

కల్వకుర్తి, డిసెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా ఘన విజయం సాధించిన అవురుచింతల రమేష్‌ను ఆయన సోదరుడు హరికృష్ణ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ..అతి చిన్న వయసులోనే గ్రామ సర్పంచిగా ఎన్నిక కావడం కుటుంబానికి, గ్రామానికి గర్వకారణమని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్న రమేష్ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ,అందరి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా నిలిచి, మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని రమేష్‌కు హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్.యు.పి.పి. జగిత్యాల జిల్లా కమిటీ నియామకం

**- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, అల్లకట్టు సత్యనారాయణ**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 19రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శానమోని నర్సిములు, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సత్తిరాజు శశికుమార్ యాదవ్ లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అల్లకట్టు సత్యనారాయణ, ఉన్నత పాఠశాల డబ్బా ఇబ్రాహీంపట్నంను, జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల స్వామి యాదవ్, రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రాజేంద్రప్రసాద్ ఉన్నత బాలుర పాఠశాల మెంట్ పల్లి లను నియమించినట్లు పేర్కొన్నారు. భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ (భాషలు) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, భాషల అభివృద్ధే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల వరకు పూర్తి బాధ్యతలతో సంఘ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినట్లు, జగిత్యాల జిల్లా శాఖను బలోపేతం చేయడానికి అన్ని భాషల ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేర్చుకొని ఆరు నెలలలో సంఘాన్ని విస్తరించాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




## నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలి

### ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్

మిర్యాలగూడ డిసెంబర్ 19:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచులు శుక్రవారం ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ శాలువాలతో సన్మానించారు. శంకర్ నాయక్ ను నూతన సర్పంచులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల విజేతలకు అభినందన సభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 19జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిపూర్ ఉపసర్పంచ్‌గా గెలుపొందిన మూగల సంజీవ చారి, మైతాపూర్ వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన తోగిటి నవీన్‌లను ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర్ణకార సంఘానికి చెందిన సభ్యులు విజయం సాధించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతి, మండల స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పోలాస చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మచారి, బులియన్ ప్రధాన కార్యదర్శి తోగిటి ప్రసాద్, బులియన్ కోశాధికారి శ్రీరాముల గంగాధర్‌తో పాటు మండల స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 19గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాయికల్ మండల కమిటీ శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా అధ్యక్షులు గుర్రం రత్నాకర్, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. అధ్యక్షులుగా శ్రీ ముద్దం దశ కుమార్, ఉపాధ్యక్షుడు మేదిని జలంధర్, అమ్ముల శ్యామ్, ప్రధాన కార్యదర్శి దారా నరేష్, కోశాధికారి బత్తుల నరసయ్య, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అన్నపు పద్మ, కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి జంపాల పద్మ, లావణ్య, నీరటి అంజలి, సుచిత్ర, నాహేధ భాను, తొగరి రాజేందర్, బైరి సుధీర్, వంకరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయం లోనే కాదు.. గ్రామ అభివృద్ధికై ముందడుగు వేస్తాం.

### మెజార్టీ ఇచ్చిన గ్రామ ప్రజలకు సేవ చేస్తాం

**- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసమస్తాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయంతో పాటే గ్రామ అభివృద్ధికి కలిసి ముందడుగు వేస్తామని అన్నారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, భారీ మెజార్టీ అందించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు, గ్రామంలోని నిరుపేదలకు, గ్రామ ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు, గ్రామ అభివృద్ధిలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో అద్భుతమైన అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

## ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి చర్యలుతీసుకోవాలని బిజెపి నేతల వినతి..

మియాపూర్ వార్త మిర్రర్ :మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు మియాపూర్ ట్రాఫిక్ సి ఐ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేశారు.బొల్లారం, బాచుపల్లి వైపు నుండి మియాపూర్ వైపు నుండి వచ్చి కూకట్ పల్లి వైపు వెళ్ళే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు నుండి వెళ్లే విధంగా మళ్లించాలని, దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి కొంత ఉపశమనం కలుగుతుందని దీనికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.రోడ్డు మీదకు వచ్చిన సైన్ బోర్డులను, వ్యాపార సముదాయాల ముందున్న ఫుట్ పాత్ ఆక్రమణలు కూడా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు, గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ , అభిరామ్ పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు గా పట్లూరి కృష్ణమోహన్..

### నియామక పత్రం అందించిన భేరి రామచందర్ యాదవ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు, ముఖ్య సలహాదారుగా నియమితులైన పట్లూరి కృష్ణమోహన్ కి బేరి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. నియమితులైన కృష్ణమోహన్ బిసి అధ్యక్షుల ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సంఘాల వారికి న్యాయం చేకూరుస్తానని వారికి ఏ సమస్యలు వచ్చినా రాష్ట్ర కమిటీ తరఫున సంప్రదించి వారికి మా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయం కు నోటీస్ బోర్డ్ దాత రాజ్



లకుమార్వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 19 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో కచేరి వాడ హనుమాన్ దేవాలయం కు నోటీసు బోర్డు దాత అనుమల్ల రాజ్ కుమార్ 8వ వార్డ్ మెంబర్ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్, గౌడండ్ల రాజగోపాల్, బండారి ముత్తయ్య, అనుమల్ల మల్లేశం, తోడేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సంవత్సరాలుగా మూతపడ్డ ప్రాథమిక పాఠశాలను తిరిగి పున‘ ప్రారంభించిన ఎంపీడీఓ

### ఎం.శేషగిరీశర్మ

మిర్యాలగూడ డిసెంబర్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా మూతపడి ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం 8 మంది విద్యార్థులచే ప్రీ ప్రైమరీ తరగతులను మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం.శేషగిరీశర్మ శుక్రవారం పున‘ ప్రారంబించారు. ఎంపిడిఓ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బలోపేతం కోసం గ్రామస్తులు సహకార అందిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని వీరికి కావలసిన మౌలిక వసతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఎంపిఓ మాతంగి రమేష్, సర్పంచ్ కె.చంద్రశేఖరరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్



## ప్రమాదం లో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గొల్లి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలములోని ఎన్నం హాస్పిటల్ లో నిన్న జరిగిన బైక్ ప్రమాదములో గాయపడిన దేరంగుల వెంకట్రాములు మరియు అనారోగ్యముతో చికిత్స పొందుతున్న ఆలూరి రాములు ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటానని అన్నారు.



## స్థానిక సంస్థల విజేతలకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 19జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘము వారు ఈ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన వారికి ఈ శుక్రవారం రోజున ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. సర్పంచ్ గుర్రం భావన -మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి, వార్డ్ మెంబెర్స్ సంకోజీ శేఖర్, గుగ్గిళ్ల రమ్య -రాజ శేఖర్ లను సన్మానించిన సంఘ పెద్ద మనుషులు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందులో ఉప సర్పంచ్, ఇద్దరు వార్డ్ మెంబెర్స్ విశ్వకర్మలు కావడం విశేషం అని అన్నారు. అలాగే అన్ని విధములుగా సంఘానికి సహాయ సహకారాలు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో గుండోజీ గంగాధర్, ప్రహ్లాద హరీష్, లష్మినారాయణ, అంజి, నరేష్, రాజేందర్, వెంకటస్వామి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్



దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ ::::::దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచిగా యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే బాలునాయక్ ప్రదాన అనుచరుడు కొర్ర రాంసింగ్ నాయక్ తన సమీప అభ్యర్థి దేవి పై 37 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.యువజన కాంగ్రెస్ లో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్.అనేక పోరాటాలు చేశారు. ఎమ్మెల్యే బాలునాయక్ ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## సర్పంచ్ నీలా మాకట్ లాల్ ను అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్



చందంపేట డిసెంబర్ 19 వార్త మిర్రర్ : చందంపేట మండలం యాపలపాయ తండా సర్పంచ్ గా 116 ఓట్లతో విజయం సాధించినకేతావత్ నీలా మకట్ లాల్ అభినందించి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా సర్పంచ్ నీలా మకట్ లాల్ నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో యాపలపాయ తండాను ఆధునిక మౌలిక సదుపాయాలతో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని వారు తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజల సౌకర్యార్థం కోసం మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాననివారు తెలిపారు.ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం పనిచేసిన ఆత్మీయులకు యువతకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞత లు తెలియజేశారు.




## కోరిన కోరికలు నెరవేరాయని శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అన్నదానానికి చెక్కు అందజేసిన భక్తుడు

వార్త మిర్రర్ డిసెంబర్ 19 శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి హైదరాబాదుకు చెందిన ఓ అకల్ట్ కింగ్ అరిహంత్ రాజ్ అండ్ టీమ్ భక్తులు ఆరు నెల క్రితం వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేసి కోరికలు కోరుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం అకల్ట్ కింగ్ అరిహంత్ రాజ్ అండ్ టీమ్ సభ్యులు స్వామిని దర్శించుకుని అనంతరం మాట్లాడుతూ స్వామివారిని ఐదు కోరికలు కోరానని, అనుకున్న కోరికలు నెరవేరాయని పేర్కొన్నాడు. కోర్కెలు నెరవేరినందుకుగాను అన్నదానానికి వారు చెక్కు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, అర్చకుడు ప్రమోద్ వారిని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



## నాగరాజు లింగోజీ స్వామి నివాసంలోఘనంగా అయ్యప్ప పడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 19: లాలాపేట్ లక్ష్మీ నగర్ లో నాగరాజు లింగోజీ అయ్యప్పస్వామి నివాసంలో శుక్రవారం అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజనిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప అభిషేకము అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. పడి పూజకుఅయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. నాగరాజు స్వామి కుటుంబ సభ్యులు వీర బ్రహ్మచారి, రమేష్ చారి, శ్రీనివాస్ చారి, ఎస్.శ్రీనివాస్ చారి, సందీప్ చారి, రితేష్, గోవింద్, వనిత, సంగీత, సరిత, ఇందిరా, లావణ్య, లలిత, భాగ్య, వసంత, రమేష్ గురుస్వామి బృందం స్వాములుఎల్.ఎల్.బి శ్రీను, రైల్వే శ్రీనివాస్, స్వరాజ్, చరణ్ గౌడ్, బాబా అశోక్, శ్రీను మామ, సింగం రవి, బుల్లెట్ భాస్కర్, మల్లికార్జున్, వీరప్ప, మదన్ చారి, మహేష్, గోపి తరుణ్, లలిత్ తో పాటుభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ కు ఎమ్మార్పీఎస్ వినతి పత్రం

### శ్రీశైలం దేవస్థానం లో మాదిగల సత్రానికి స్థలం కేటాయించాలి

### మాదిగ దళిత సంఘాలు బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్ కు వినతి

దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ :::::దేవరకొండ పట్టణంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ చిలివేరు కాశీనాథ్ వారి స్వగృహంలో ను ఎమ్మార్పీఎస్ దళిత సంఘాలు మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం పరిధిలో మాదిగల సత్రానికి స్థలం కేటాయించాలని వారు కోరారు. ప్రతి ఏటా శ్రీశైలం దేవస్థానానికి వేల సంఖ్యలో మాదిగలు దర్శనానికి వెళ్తూ అక్కడ బస చేయడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. మాదిగల సత్రానికి స్థలం కేటాయిస్తే మాదిగల సత్ర భవన నిర్మాణానికి తాము ముందుకెళ్తామని బోర్డు మెంబర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ పాత కంబాలపల్లి మాజీ సర్పంచ్ మద్దిమడుగు రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిల్లి వెంకటయ్య, ప్రముఖ పాత్రికేయులు పేర్ల మహేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ జంగయ్య డిండి మండల అధ్యక్షులు అధ్యక్షులు ఎలిమినేటి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి మండల సర్పంచుల, ఉప సర్పంచుల ఫోరం ఎన్నిక

**- రాష్ట్ర ప్రభుత్వా విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు,**

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 19. మేడిపల్లి మండల సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ పోరంలను ఏర్పాటుచేసిన మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ,మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, సమక్షంలో సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కల్వకోట గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రమేష్ ను ఏకాగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఉప సర్పంచ్ పోరంల అధ్యక్షునిగా కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం జలంధర్ రెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులు మరియు వివిధ గ్రామాల నాయకులు, పాల్గొని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## చలికాలంలో గుండెపోటు ప్రమాదం ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!

చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.

## శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు

ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్పరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్-డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్-డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్-డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. ఫోర్టిఫైడ్ ఆహారాలు, పరీక్షలుసహజంగా విటమిన్-డి నిల్వ లేని కొన్ని ఉత్పత్తులకు అదనంగా దీన్ని జోడించి అమ్ముతారు. వీటినే 'ఫోర్టిఫైడ్ ఆహారాలు' అంటారు. విటమిన్-డి కలిపిన ఆవు పాలు, మొక్కల ఆధారిత పాలు, పెరుగు, సిరియల్స్, నారింజ రసం వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనేముందు, లేబుల్‌పై విటమిన్-డి చేర్చబడినట్లు నిర్ధారించుకోవాలి.

## 450 ఏళ్ల చరిత్ర కలిగిన హయత్ బక్షి బేగం మసీదును హయత్ నగర్ డివిజన్ లో ఉంచాలి

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేసిన హయత్ నగర్ మైనార్టీ గ్రామస్తులు**

**బిజెపి నాయకుల ప్రోద్బలంతో హయత్ బక్షి బేగం మసీదును హైకోర్టు కాలనీ డివిజన్లో కలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఆరోపించిన మాజీ కార్పొరేటర్ సామా తిరుమల్ రెడ్డి**



ఎల్బీనగర్ 19 డిసెంబర్ 450 ఏళ్ల చరిత్ర కలిగిన హయత్ నగర్ గ్రామంలో ఉన్న హయత్ బక్షి బేగం మసీదును హయత్ నగర్ గ్రామం నుండి విడదీయడం దుర్మార్గమని హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామా తిరుమలరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హయత్ నగర్ గ్రామ ముస్లిం సోదరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హయత్ బక్షి మసీదులో శుక్రవారం పెద్ద ఎత్తున బి.ఆర్.ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సామా తిరుమలరెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకుల ప్రోద్బలంతోనే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు హయత్ నగర్ గ్రామం నుండి హయత్ బక్షి బేగం మసీదును కావాలని హైకోర్టు కాలనీ డివిజన్లో కలిపి మైనార్టీ సోదరులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసి డి లిమిటేషన్ లో భాగంగా ఏకపక్ష నిర్ణయంతో చరిత్ర కలిగిన హయత్ నగర్ డివిజన్ ను చిన్న డివిజన్ గా తయారు చేసి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. హయత్ బక్షి బేగం మసీదును హయత్ నగర్ డివిజన్లోనే ఉంచాలని ఇప్పటికే సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు స్థానిక ప్రజలతో పాటు ముస్లిం సోదరులతో కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, వెంటనే అట్టి నిర్ణయాన్ని మార్చుకొని హయత్ నగర్ డివిజన్లోనే ఉంచాలని తిరుమల్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో హయత్ నగర్ గ్రామ ప్రజల నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుడాల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దీపావళి శ్రవణ్, చిన్నగోని శ్రీధర్ గౌడ్, గొరిగే ప్రదీప్ కుమార్ కురుమ, బోడా భిక్షపతి, పారంద రమేష్, గుత్తా లక్ష్మారెడ్డి, భాస్కర్ సాగర్, స్కైలాబ్,బల్రామ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, మైనార్టీ నాయకులు సలీం బేగ్ మీర్జా, మహమ్మద్ జాంగిర్, సయ్యద్, అమీర్,సయ్యద్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే..

నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచ డంతో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు ..నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసిన ప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.ఇమ్యూనిటీపసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దు ఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరచడం తో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.





ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్య వస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు.

.నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసినప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయ పడుతుంది.

నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దుఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు,

అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

## మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి

ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, ల బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ %ఎ%5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం. ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్‌లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది. మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాంసం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతువులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశు భ్రతను ఖచ్చితంగా పాటించాలి.మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో పక్షులు అసాధారణంగా చనిపోతే, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వండి.మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్



కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, %ఎ%5 బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, %ఎ%5 బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ %ఎ%5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం.ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్ లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది.మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాం సం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతు వులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చి తంగా పాటించాలి.మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో పక్షులు అసాధార ణంగా చనిపోతే, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వండి.